తిరస్కరించిన దరఖాస్తులను పునఃపరిశీలించండి

మాట్లాడుతున్న రోల్ అబ్జర్వర్ భార్గవి, చిత్రంలో జేసీ విద్యాధరి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా చేపడుతున్న పరిశీలన, డేటా ధ్రువీకరణ, ఓట్ల తొలగింపును నిబంధనల మేరకు అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని రోల్ అబ్జర్వర్ ఎస్.భార్గవి ఎన్నికల అధికారులను ఆదేశించారు. జిల్లాలో సర్ ప్రక్రియపై కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. క్షేత్రస్థాయిలో సేకరించిన వివరాలు, ఈసీఐ నెట్‌లో నమోదైన డేటా పరస్పరం సరిపోలేలా చూడాలన్నారు. తిరస్కరించిన దరఖాస్తుల విషయంలో అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని సూచించారు. తొలగింపులకు సంబంధించి స్పష్టమైన కారణాన్ని నమోదు చేయాలన్నారు. జేసీ గొబ్బిళ్ల విద్యాధరి మాట్లాడుతూ 2,29,924 ఓటర్లకు నోటీసులు జారీ చేశామని. వాటిపై నిర్దేశిత విధానంలో చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈఆర్వోలు శేషశైలజ, దయానిధి, దిలీప్ చక్రవర్తి, మధుసూదన్, గోవిందు, సునీత, జ్ఞానవేణి, ఏఈఆర్‌వోలు, ఎన్నికల విభాగ అధికారులు పాల్గొన్నారు.

నగరంలో 'ఇట్లు అర్జున' చిత్ర బృందం సందడి

సమావేశంలో దర్శకుడు మహేష్ ఉప్పాల, సంగీత దర్శకుడు ఎస్.ఎస్.తమన్, హీరో సాయి అనీష్, హీరోయిన్ అనస్వర రాజన్

రామ్‌నగర్, న్యూస్‌టుడే: ఇప్పటివరకు స్పీకర్లు పగిలిపోయే సినిమాలకు సంగీతం అందించానని, హృదయాలను తాకే ప్రేమ కథలకు సంగీతం అందించలేదని, ప్రస్తుతం విడుదల కాబోతున్న 'ఇట్లు అర్జున' చిత్రం ద్వారా ఆ లోటు తీరనుందని ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్.తమన్ అన్నారు. నగరంలోని నొవాటెల్ హోటల్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హీరో మూగవాడి పాత్రలో నటిస్తున్నందున అతడి హావభావాలను సంగీతం ద్వారా ప్రేక్షకులకు చేరవేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. ఈ సినిమాలో సంగీతానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. దర్శకుడు మహేష్ ఉప్పాల మాట్లాడుతూ మూగవాడైన హీరో పాత్రలో యాక్షన్, భావోద్వేగాలు, ప్రేమను మేళవించి చిత్రాన్ని తెరకెక్కించినట్లు చెప్పారు. నిర్మాత వెంకీ కుడుముల తన వాట్ నెక్స్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మించిన ఈ సినిమాను ఎక్కడా రాజీపడకుండా రూపొందించారన్నారు. హీరో సాయి అనీష్ మాట్లాడుతూ తొలి ప్రయత్నంలోనే సవాల్‌తో కూడిన పాత్ర లభించడం ఆనందంగా ఉందన్నారు. హీరోయిన్ అనస్వర రాజన్ మాట్లాడుతూ తెలుగులో 'ఛాంపియన్' చిత్రం తర్వాత నటిస్తున్న రెండో చిత్రమిదని తెలిపారు. ఈ నెల 30న విడుదల కాబోతున్న ఈ చిత్రాన్ని థియేటర్లలో చూసి విజయాన్ని చేకూర్చాలని చిత్ర బృందం కోరింది.

ప్రాథమిక హక్కులు, విధులు అర్థం చేసుకోవాలి

సన్మాన గ్రహీత, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రవికుమార్ తదితరులతో జిమ్‌సర్ ప్రొ-వీసీ గీతాంజలి, తదితరులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి పేరిట గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో గురువారం నుంచి నిర్వహిస్తున్న జాతీయస్థాయి మూట్ కోర్టు పోటీలను సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సి.టి.రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ భారత రాజ్యాంగాన్ని సమగ్ర అధ్యయనం చేసి ప్రాథమిక హక్కులు, విధులను అర్థం చేసుకోవాలని సూచించారు. కోర్టుల్లో వాదనలు వినిపించే భాషా విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం దామోదరం సంజీవయ్య న్యాయ విశ్వ విద్యాలయం వీసీ ప్రొఫెసర్ డాక్టర్ డి.సూర్యప్రకాశరావు, విశాఖపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ అడ్వకేట్ వి.రవీంద్రప్రసాద్‌లు మాట్లాడుతూ ట్రయల్ కోర్టుల కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించడంతో అనుభవం వస్తుందన్నారు. గీతం డైరెక్టర్ డాక్టర్ సౌమితా సేన్ చక్రవర్తి మాట్లాడుతూ గీతం మూట్, అడ్వకసీ కమిటీ ఆధ్వర్యంలో గీతం వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి పేరిట ఆరేళ్లుగా ప్రముఖ న్యాయనిపుణుల పర్యవేక్షణలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిమ్‌సర్ ప్రొ-వీసీ డాక్టర్ బి.గీతాంజలి, అధ్యాపకులు, దేశవ్యాప్తంగా 34 న్యాయ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

E-PROCUREMENT TENDER NOTICE
NIT No. 05/EPpro/Dy. EE/EE (AM) VSP/2026-27, Dt: 08-10-2026

విశాఖపట్నం మరియు అనకాపల్లి జిల్లాల యందు వివిధ రైతుబజార్లు మరియు మార్కెట్ కమిటీల నందు గల అభివృద్ధి పనులు చేయుటకు అనుభవము కలిగిన కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ షెడ్యూలు డౌన్‌లోడింగ్ తేది. 08-10-2026 మ. గం॥ 3.00 నుండి 22-10-2026 మ. గం॥ 3.00 వరకు. టెండర్లు స్వీకరించుటకు ఆఖరు తేది 22-10-2026 మ. గం॥ 4.00 వరకు మరియు ప్రైస్ బిడ్లు తెరచు తేది. 22-10-2026 మ. గం॥ 4.30లకు. పూర్తి వివరములు మార్కెట్ ప్లేస్ అనగా www.apeprocurement.gov.in నందు చూడగలరు లేదా కార్యనిర్వాహక ఇంజనీరు, వ్యవసాయ మార్కెటింగు, విశాఖపట్నం వారి కార్యాలయములో పొందవచ్చును.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, వ్యవసాయ మార్కెటింగు, విశాఖపట్నం

PUBLIC NOTICE

Mr. P.S. Govinda Rao S/o. Venkata Ramana, Employee B.No.4278, Designation: Manager

Whereas Disciplinary enquiry was conducted against you for misconduct, as per charge sheet No. 34-B1/P&A/2025, Dtd. 30.12.2025 duly observing the principles of Natural justice and whereas you found guilty of the charges proved. Whereas the management has vide proceedings No. 34-B1/P&A/2025, dtd. 13.08.2026 ordered Removal of your from this company with effect from 13.08.2026. The said order was sent to your last known address and also through mail. But could not be served as you are evading receipt of the order.

You are hereby informed through this public Notice that your services stand removed from Sri Vijaya Visakha Milk Producers Company Limited, Visakhapatnam with effect from 13.08.2026.

You are directed to collect all your final settlements from the company within 7 days, failing which the amount will be credited to your Bank Account.

MANAGING DIRECTOR

PUBLIC NOTICE

Under written instructions from my client M/s Quantumsea Innovations Pvt Ltd, represented by its Director Sri. Bhuvanesh of Anantapur. I issue this public notice.

Whereas my client intends to purchase the below mentioned schedule property in **Sy.No. 116/10A (Old Sy.No. 116/2)** in an extent of **942.5 Sq Yards or 788.05 Sq Mts,** situated in Gudlavanipalem (P), Madhurwada (M), Visakhapatnam, from **Sri. Divi Satya Sayee Babu** S/o Madhusudhan Rao of Hyderabad, who are the lawful owners. Whereas the General Public are hereby informed and cautioned that if any person has any Objection/ Claim/Right/Title and interest in the said property they may call upon the under signed along with necessary documents evidencing their Objection/ Claim/Right/Title and interest in the schedule property within 10 days from the date of this notice failing which my client presumes that there are no Objection/Claims/Right/Title and interest upon the schedule mentioned property and shall go ahead with the transaction. All or any such Objection/Claim/ Right/Title and Interest received after stipulated period shall be presumed an afterthought to the said Public Notice and shall not have any bearing on my client. Hence this Notice.

SCHEDULE OF PROPERTY

All piece and parcels of lands bearing Survey No. 116/10-A (Old Sy.No. 116/2), in an extent of 942.5 Sq Yards or 788.05 Sq Mts in the Gudlavanipalem (P), Madhurwada (M), Visakhapatnam and bounded as follows.

EAST : 100 Feet Beach Road; **SOUTH** : Land Sold to Y. S. Koteswara Rao by Vendors.
WEST : 33' Layout Road of Santhiniketan; **NORTH** : Land belonging to Divi Swarna Latha.

S.R.KOMARAVOLU, Advocate
53-17-55/1, Flat #502, A R Residency, Shivalayam St,
Maddilapalem, Visakhapatnam-530013. **Ph: 8977897765.**

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ తెలిపారు. కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా అధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్రపునీఠ గురువారం దూరదృశ్య సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి వీసీలో పాల్గొన్న కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ మాట్లాడుతూ జీవీఎంసీ, పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి చేసిన ఏర్పాట్లు వివరించారు. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో యంత్రాంగం చేయాల్సిన ఏర్పాట్లపై ఎస్ఈసీ అవగాహన కల్పించారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, జడ్పీ సీఈవో నారాయణమూర్తి, డీపీవో శ్రీనివాసరావు, అదనపు కమిషనర్ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

దూరదృశ్య సమీక్షలో పాల్గొన్న కలెక్టర్ అభిషిక్త్ కిశోర్, జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, అధికారులు

పింఛను పాలసీలతో భవిష్యత్తుకు భరోసా

జ్యోతి వెలిగించే కార్యక్రమంలో పాల్గొన్న వివిధ బ్యాంకుల అధికారులు, ప్రతినిధులు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: ఎవరి ఆర్థికస్థితి మేరకు వారు పాలసీలు తీసుకోవడం ద్వారా వృత్తి, ఉద్యోగ, పదవీ విరమణల అనంతరం పింఛను రూపంలో భరోసా కలుగుతుందని వివిధ బ్యాంకుల ప్రతినిధులు వెల్లడించారు. గురువారం డైమండ్ పార్కు దరి ఓ హోటల్‌లో పెన్షన్ ఫండ్ నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ(పి.ఎఫ్.ఆర్.డి.ఎ.) ఆధ్వర్యంలో ఎస్.ఎల్.బి.సి. ఆంధ్రప్రదేశ్, లీడ్ జిల్లా మేనేజర్, విశాఖపట్నం సహకారంతో జాతీయ పెన్షన్ వ్యవస్థ(ఎన్.పి.ఎస్.)పై అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమంలో పి.ఎఫ్.ఆర్.డి.ఎ. అసిస్టెంట్ మేనేజర్ తిరుమలరెడ్డి వంశీ ప్రత్యేక పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్.పి.ఎస్. నియంత్రణ, చందాదారుల ప్రయోజనాల పరిరక్షణలో పి.ఎఫ్.ఆర్.డి.ఎ. పోషిస్తున్న పాత్ర, పెరుగుతున్న ధరలు, మారుతున్న కుటుంబ వ్యవస్థల నేపథ్యంలో ప్రతి ఒక్కరికీ పింఛను ఎందుకు అవసరమో వివరించారు. ఎస్.బి.ఐ. జిల్లా మేనేజర్ శ్రీనివాస్, జిల్లా డెవలప్‌మెంట్ మేనేజర్ సామంత్‌కుమార్, ఎస్.బి.ఐ. ఎ.జి.ఎం. నీలాద్రిరాజు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎ.జి.ఎం. బి.టి.శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాదరావు, కెనరా బ్యాంక్ ఎ.జి.ఎం. జయకృష్ణ, పి.ఎఫ్.ఆర్.డి.ఎ. డిప్యూటీ జనరల్ మేనేజర్ మనోజ్‌కుమార్ తివారీ ప్రసంగించారు.

21 ద్విచక్ర వాహనాల స్వాధీనం

✦ ఇద్దరి అరెస్టు

వివరాలు తెలియజేస్తున్న నేర విభాగం సీఐ చక్రధర్

స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాలను దొంగతనం చేసి విక్రయిస్తున్న ఇద్దర్ని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఆరిలోవ పోలీసు స్టేషన్‌లో గురువారం ద్వారకా జోన్ నేర విభాగం సీఐ చక్రధర రావు వెల్లడించారు. నక్కవానిపాలెం గాంధీ నగర్‌కు చెందిన వెంపటాపు షణ్ముఖ నేవల్ డాక్ యార్డులో ఫిట్టర్‌గా పని చేస్తున్నాడు. గత నెల 6న రాత్రి ఇంటి ముందు నిలిపిన ద్విచక్ర వాహనం మరుసటి రోజు ఉదయం కనిపించలేదు. అన్ని ప్రాంతాల్లో వాకబు చేసి దొంగతనం జరిగినట్లు నిర్ధారించుకుని గత నెల 15న పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ ఆధ్వర్యంలో పోలీసులు ద్విచక్ర వాహనం చోరీ జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాల్లో నిక్షిప్తమైన దృశ్యాల ఆధారంగా అనుమానితులను గుర్తించారు. వారు చేసిన ఫోన్ కాల్స్ ఆధారంగా కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం ఎర్రవరానికి చెందిన గుదే రాంబాబు, జిడ్డు పవన్‌గా నిర్ధారించుకుని గత నెల 28న సత్యం కూడలిలో అరెస్టు చేశారు. వివిధ పోలీసుస్టేషన్ల పరిధిలో చోరీకి గురైన ద్విచక్ర వాహనాల కేసులను పరిశీలించి దర్యాప్తు చేయగా 21 ద్విచక్ర వాహనాలతో వీరికి సంబంధం ఉన్నట్లు గుర్తించారు. దొంగిలించిన వాహనాల నంబరు ప్లేట్లు తొలగించి పల్లెల్లో గడ్డి, వ్యవసాయ సామగ్రి తరలించే రైతులకు తక్కువ ధరకు విక్రయించారు. ఆయా వాహనాలన్నీ స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు. ఎస్సై ఎల్.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులే లక్ష్యంగా డ్రగ్స్ విక్రయాలు

✦ ముగ్గురి అరెస్టు.. వారిలో ఇద్దరు పాత నేరస్థులు

కేసు వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ లక్ష్మణమూర్తి, చిత్రంలో సీఐ అప్పలనాయుడు, పోలీసు అధికారులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పాత నేరస్థుల ఉనికి తెలుసుకోవడానికి పోలీసులు వేసిన వలకు ఇద్దరు చిక్కారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మూడో పట్టణ పోలీసుస్టేషన్ ఆవరణలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈస్ట్ సర్కిల్ ఏసీపీ లక్ష్మణమూర్తి వెల్లడించారు. తనిఖీల్లో భాగంగా గంజాయి కావాలని కోరగా విశాఖలో కళాశాల విద్యార్థులే లక్ష్యంగా డ్రగ్స్ విక్రయిస్తున్న వారి సమాచారం వెలుగులోకి వచ్చిందని తెలిపారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం యర్రవరానికి చెందిన అడ్డపల్లి మధు (26), గాజువాక బీసీ రోడ్డులో నివాసం ఉంటున్న పట్నాల వెంకట శివప్రసాద్ (28), శ్రీకాకుళం జిల్లా మందస మండలం హరిపురం ప్రాంతానికి చెందిన తిప్పల విద్యాసాగర్ (గాజువాక శ్రీనగర్) అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేటలో లిక్విడ్ గంజాయి, పశ్చిమబెంగాల్‌లో ఎండీఎంఏ డ్రగ్స్ కొనుగోలు చేసి విశాఖలో కళాశాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని తరలిస్తున్నారనే సమాచారం అందింది. ఈస్ట్‌పాయింట్ కాలనీకి ఈ నెల 7న కారులో వస్తుండగా పోలీసులు దాడులు చేశారు. వారి వద్ద కిలో లిక్విడ్ గంజాయి, 50 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్, నాలుగు సెల్‌ఫోన్లు, రూ.30 వేలు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గుర్నీ అరెస్టు చేశారు. మధు, శివప్రసాద్ పాత నేరస్థులని తెలిపారు. సీఐ ఎల్.అప్పలనాయుడు, ఎస్సై శకుంతల, సిబ్బంది పాల్గొన్నారు.

విజయవంతంగా పారాచూట్ జంప్

సింధియా, న్యూస్‌టుడే : భారత దేశ రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ 'డీఆర్‌డీవో' ఆధ్వర్యంలో 'న్యోమా-ముధ్ డ్రాప్‌జోన్' వద్ద అడ్వాన్స్‌డ్ హై-ఆల్టిట్యూడ్ పారాచూట్ (ఏహెచ్ఏపీ) తన తొలి జంప్ విజయవంతంగా ముగించిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. సముద్ర మట్టానికి 16వేల అడుగుల ఎత్తు నుంచి జంప్ నిర్వహించినట్లు తెలిపారు. అలాగే 15,500 అడుగుల ఎత్తులో పారాచూట్ తెరిచి 13,700 అడుగుల ఎత్తులో ఉన్న న్యోమా ముధ్ జెడ్ వద్ద సురక్షితంగా ల్యాండ్ అయినట్లు వెల్లడించారు.

జాతీయ పతాకంతో పారాచూట్ టీమ్ సభ్యులు

బ్లూమ్స్ వినియోగంలోకి తెచ్చేందుకు యత్నం

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3)న్యూస్‌టుడే: కర్మాగారంలో నిల్వ ఉండిపోయిన లక్షల టన్నుల బ్లూమ్స్ (వాడుకకు ముందు దశలో ఉన్న ఉక్కు) గిరాకీ ఉన్న ఉత్పత్తులుగా మార్చేందుకు అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. అందులో భాగంగా లైట్ అండ్ మీడియం మర్చంట్ మిల్(ఎల్ఎంఎంఎం)లో ఫర్నేస్‌ను బుధవారం రాత్రి వెలిగించగా.. పరీక్షలో గ్యాస్ లీక్ ఉన్నట్టు గుర్తించి వెంటనే రిపేరు చేపట్టారు. తిరిగి గురువారం ప్రారంభించి పనులు చేపట్టారు. ఈ ఎల్ఎంఎంఎంలో రెండు యూనిట్లు ఉంటాయి. బ్లూమ్స్ వినియోగంలోకి వచ్చి ఉత్పత్తులుగా మారితే కర్మాగారం ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఉందని పలువురు ఉద్యోగులు తెలిపారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్రాయిలర్
ఫారం గేటు	134	127
లైవ్	161	147
డ్రెస్డ్	250	264
స్కిన్‌లెస్	282	274

ఉత్సాహంగా క్రాస్‌కంట్రీ పరుగు పోటీలు

పోటీలో పాల్గొన్న క్రీడాకారులు

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రీడా విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలల విద్యార్థులకు అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేదికగా నిర్వహించిన క్రాస్‌కంట్రీ (10కి.మీ) పరుగు పోటీలు ఉత్సాహంగా జరిగాయి. గురువారం ఉదయం అరకులోయ ప్రకృతి, పొగమంచు అందాల మధ్య జరిగిన పోటీల్లో ఉమ్మడి జిల్లా పరిధిలోని పలు డిగ్రీ కళాశాలలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కేశవరావు, క్రీడా పాఠశాల ప్రిన్సిపల్ మూర్తి పర్యవేక్షించారు. ఈ పోటీల్లో పురుషుల విభాగంలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ప్రగతి కళాశాల, ద్వితీయ స్థానంలో డా. వీఎస్ కృష్ణా కళాశాల నిలిచాయి. మహిళల ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను ప్రగతి కళాశాల, ద్వితీయ స్థానాన్ని అరకులోయ మహిళా డిగ్రీ కళాశాల కైవసం చేసుకున్నాయి.

డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ఆందోళన

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఏపీ వైద్యారోగ్య శాఖ ఒప్పంద ఉద్యోగుల ఐకాస ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె రెండో రోజూ కొనసాగింది. వివిధ ఆసుపత్రుల్లో వార్డులు, ఆపరేషన్ థియేటర్లు, అత్యవసర విభాగాల్లో గురువారం రోగులకు అందించే సేవలపై ప్రభావం కనిపించింది. సంఘ నాయకులు ఎస్‌కే ఆశ, కిషోర్, రాజశేఖర్ తదితరులు మాట్లాడుతూ డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. దర్నా శిబిరాన్ని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ నరసింగరావు, జిల్లా నాయకుడు కుమార్ తదితరులు సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ప్రభుత్వం ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలన్నారు. కేజీహెచ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకుడు శ్రీనివాసరావు మద్దతు ప్రకటించారు.

ఐకాస నాయకులకు నోటీసులు: ఆందోళనలో పాల్గొన్న ఐకాస జిల్లా నాయకులు ఎస్‌కే ఆశా, ఎంసీహెచ్ కిశోర్, పి.సతీష్‌కుమార్, కోటేశ్వరరావుకు ఆసుపత్రి అధికారులు నోటీసులు జారీ చేశారు. సమ్మెపై వివరణ ఇవ్వాలని సూచించారు. ఈ విషయమై ఐకాస నాయకులు నిరసన తెలిపారు.

మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు నరసింగరావు

ప్రత్యేక టెట్ నిర్వహణకు పటిష్ఠ ఏర్పాట్లు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఏపీ స్పెషల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ప్రత్యేక టెట్)ను జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పటిష్ఠంగా చేయాలని జేసీ విద్యాధరి అధికారులను ఆదేశించారు. ఆమె ఛాంబర్‌లో గురువారం స్పెషల్ టెట్ నిర్వహణపై అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. ఈ నెల 11 నుంచి 15 వరకు ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఆరు కేంద్రాల్లో 5,624 మంది అభ్యర్థులు హాజరవుతారని చెప్పారు. డీఈవో ప్రేమకుమార్, ఆర్ఐవో మురళీధర్, ఆర్టీసీ ఆర్ఎం ఎ.అప్పలనాయుడు పాల్గొన్నారు.

LIC HFL LIC HOUSING FINANCE LTD
LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
బ్యాక్ ఆఫీస్, 4వ అంతస్తు, ఉత్తర విభాగం, జీవన్ సమృద్ధి, న్యూ ఇన్వెస్ట్‌మెంట్ భవనం, ఎల్ఐసి ఎనెక్స్ భవనం, తిక్కన్న రోడ్డు, విశాఖపట్నం-530004. ఫోన్ : 0891-2746480.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) యొక్క అధీకృత అధికారిగా క్రింద సంతకందారు ఆర్థిక ఆస్తుల యొక్క సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(12) క్రింద అందించబడిన అధికారములను అమలు చేయుటకు రూల్ 3 ని చదవండి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని క్రింది ఋణగ్రహీతలు / తనఖాదారులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. కావున ఋణగ్రహీతలు / తనఖాదారులు తెలియజేసిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున క్రింది సంతకందారుడు పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అవదించబడిన అధికారాలను ఉపయోగించి ఈ క్రింది ఆస్తిని **భౌతికంగా స్వాధీనం** చేసుకున్నారు.

1) ఋణగ్రహీత పేరు: శ్రీ అదబాల చక్రము, లోన్ ఖాతా నెం : 711500014811, ఏరియా ఆఫీస్ : విశాఖపట్నం
స్థిరాస్తి వివరములు: విశాఖపట్నం జిల్లా, గాజువాక SRO పరిధి, GVMC ఏరియా, గాజువాక మండలం, కూర్మన్నపాలెం గ్రామం యొక్క సర్వే నెంబ.100/1B మరియు 100/2B నందు విస్తీర్ణం 466.66 చ॥గ॥లు లేదా 390.18 చ॥మీ॥లులోని స్థలం. **హద్దులు: తూర్పు:** 30 అ॥ల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** దండు నర్స రాజు గారి స్థలం, **పడమర:** ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** వి. వరాహ నరసింహ రాజు గారి ఆస్తి. విశాఖపట్నం జిల్లా, గాజువాక SRO పరిధి, GVMC ఏరియా, గాజువాక మండలం, కూర్మన్నపాలెం గ్రామం నందు మొత్తం విస్తీర్ణం 466.66 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా 45.91 చ॥గ॥లు లేదా 38.38 చ॥మీ॥లులోని "ప్రజతి హైట్స్" మూడవ అంతస్తులోని ఆర్‌సిసి ఫ్లాట్ విస్తీర్ణం 1380 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) ఫ్లాట్ నెం.302 కలదు మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ స్థలంతో కలదు. **హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** కామన్ కారిడార్, మెట్ల దారి, లిఫ్ట్ మరియు ఫ్లాట్ నెం.301.

బ్యాంక్ వివరములు (ధరావత్తు జదిలీ చేయవలసిన) : **Account Number : LHFLVK711500014811**
IFSC Code : HDFC0004011, Bank : HDFC Bank, Seethammadhara, VSP
Beneficiary Name : LIC HOUSING FINANCE LTD

రిజర్వు ధర : రూ. 45,00,000/- ధరావత్తు : రూ. 4,50,000/- బిడ్ పెంపుదల : రూ. 10,000/-

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://bankeauctions.com
ఆస్తి తనిఖీ కొరకు తేది & సమయం	19-10-2026, ఉ॥ 11:00 గం॥ల నుండి సా॥ 4:00 గం॥ల మధ్యన
ఆన్‌లైన్ టెండరు / బిడ్ సమర్పించుటకు చివరి తేది	11-11-2026, సా॥ 04.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	12-11-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తి (SARFAESI ACT 2002 నందు నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వారు ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తిని "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఆహ్వానించుచున్నారు.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించ వీలులేని", ప్రాతిపదిక మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం LIC హౌసింగ్ ఫైనాన్స్ లి., ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **"M/s. C1 India Pvt Ltd"** వారిచే నిర్వహించబడును.
2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను మరియు **https://www.bankeauctions.com** వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితముగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తి గల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడర్లు **"M/s. C1 India Pvt Ltd"** ఫ్లాట్ నెం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గురుగ్రాం-122003, హెల్ప్ లైన్ సపోర్ట్ టీమ్: **91-7191981124/25/26**, శ్రీ ధరణి కృష్ణ, ఫోన్ నెం.99481 82222, ఇ-మెయిల్: **andhra@c1india.com** సంప్రదించగలరు.
3) బిడ్ పెంపుదల కొరకు ఒక్కొక్క బిడ్‌కు రూ.10,000/- పొడిగించబడును.
4) పైన పేర్కొన్న తేదీలలో ముందస్తు అనుమతి తీసుకుని పైన పేర్కొన్న ఆస్తులను తనిఖీ చేసుకోవచ్చు. మరిన్ని ఇతర వివరములకు కొరకు సంప్రదించుటకు ఫోన్ నెం : **94907 38398 & 93922 22077.**

∗ వేలం యొక్క అన్ని ఇతర నిబంధనలు మరియు షరతులు కొరకు అధికారిక వెబ్‌సైట్ - https://online.lichousing.com/eauction/ లో అనుబంధం 2గా పేర్కొనబడ్డాయి.

ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **"M/s. C1 India Pvt Ltd"** వారి వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును.

తేది: 08.10.2026, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda 119
బ్యాంక్ ఆఫ్ బరోడా
ROSAR బ్రాంచ్, రీజనల్ ఆఫీస్, 10-1-44/10&11, పీజే ప్లాజా, 4వ ఫ్లోర్, వివిపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం - 530003 (ఆం.ప్ర)
స్కాన్ చేయగలరు — నియమ నిబంధనల కొరకు

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన (APPENDIX- IV-A [See proviso to Rule 6 (2) & 8 (6)])

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనల ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత/హామీదారు/ తనఖాదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తికి సంబంధించిన వివరాత్మక వివరములు మరియు ఎవరైనా ఆయుధాలుల (ఎన్‌కంబరెన్స్) ఏవైనా ఉంటే, Property ID - BARBKAKAR79804778	మొత్తము బకాయి	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదల
ఋణగ్రహీత : శ్రీ కాకరాల శ్రీనివాస్ చక్రవర్తి, తండ్రి : జబ్బిరాజు కాకరాల, డోర్‌నెం.: 27-195/29, శ్రీ యదువంశీ కుటీర్, అప్పన్నపాలెం, వేపగుంట, చింతల అగ్రహారం, పెందుర్తి, విశాఖపట్నం - 530047.	షెడ్యూల్-ఏ: విశాఖపట్నం జిల్లా, మరియు గోపాలపట్నం సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో, వేపగుంట గ్రామం, ఎస్.నెం.107/పార్ట్, ఎల్ఆర్‌సి ఫీల్డ్ స్కెచ్ ప్రకారం ఎస్.నెం.106, 107, 108 లోని అప్పన్నపాలెం వద్ద 600 చ॥గ॥లు లేదా 501.678 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 25 చ॥గ॥లు లేదా 20.90 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా భూమి ఫ్లాట్ విస్తీర్ణంతో గల శ్రీ యదువంశీ కుటీర్ మూడవ అంతస్తు నందు 1125 చ॥అ॥ల ఫ్లింట్ ఏరియా మరియు సెల్లార్ ఫ్లోర్ నందు 60 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియాతో గల నివాస ఫ్లాట్ నెం.303 యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : 33 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : 33 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర** : ఫ్లాట్ నెం.5 యొక్క ఖాళీ స్థలం, **ఉత్తరం** : పీతల అప్పారావు మరియు ఇతరులకు చెందిన ఖాళీ స్థలం. **కొలతలు: తూర్పు నుండి పడమర** : 90'.0" లేదా 27.43 మీ॥లు, **ఉత్తరం నుండి దక్షిణం** : 60'.0" లేదా 18.28 మీ॥లు., **మూడవ అంతస్తు నందు గల నివాస యూనిట్ నెం.303 హద్దులు: తూర్పు** : ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **దక్షిణం** : ఫ్లాట్ నెం.304, **పడమర**: లిఫ్ట్, వరండా ఆ తరువాత గల ఫ్లాట్ నెం.302, **ఉత్తరం** : ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్.	తేది.08.05.2023 నాటికి రూ.41,94,196.46 పై. + తేది.09-05-2023 నుండి అన్‌సర్వీస్డ్ వడ్డీ మరియు వర్తించని వడ్డీ, ఖర్చులు మరియు లీగల్ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. తదుపరి ఆస్తుల విక్రయం ద్వారా గ్రహించవలసి ఉంటుంది.	28-10-2026 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు (10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును) స్వాధీనత స్వభావం: భౌతిక ఆస్తులను తేది.21-10-2026 న ఉ॥11.00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు తనిఖీ చేసుకోగలరు.	రిజర్వు ధర: రూ.35,55,000/- ధరావతు : రూ.3,55,500/- బిడ్ పెంపుదల : రూ.25,000/-

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్ సైట్ :**https://bankofbaroda.bank.in/e-auction** నందలి మాచే ఇవ్వబడిన లింకును చూడండి మరియు ఆన్‌లైన్ వేలం పోర్టల్ **https://baanknet.com** కూడ చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి, ఫోన్ నెం.**0891-2576001**, మొబైల్ నెం. **8790448777**ను సంప్రదించగలరు.

తేది : 07-10-2026, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, ROSAR BRANCH, బ్యాంక్ ఆఫ్ బరోడా

EENADU e Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

FINANCIAL SERVICES

రిటైర్డ్ పెన్షనర్లకు, Govt. ఉద్యోగస్తులకు మాత్రమే పర్సనల్‌ఫైనాన్స్ 50,000 నుండి 5 లక్షల వరకు సులభవాయిదా పద్ధతిలో ఇవ్వబడును. JK Fin., 9396999669

PERSONAL CLASSIFIEDS

LOST

DOCUMENT LOST
I, Vallabhaneni BalaSubramanyam S/o Satyanarayana residing at D.No.10, KRM Colony, Visakhapatnam and our office situated at ChinnayyaMarg, D.No. 8-1-69, Pedawaltair, behind Visakha Eye Hospital, Visakhapatnam. I have lost some documents including link document No.G1/1220/2022 dt. 25.07.2022 while I proceeded from Pedawaltair to our office KRM Colony via MVP Colony by motor cycle on 3.10.2026. If anybody found please inform to me
9000011111

REAL ESTATE

FLAT FOR SALE

BEACH ROAD

Spacious 3080 sft new flat for Sale. north facing 3rd floor in pandurangapuram. contact: 8885545553.

PLOT FOR SALE

BHOGAPURAM

Bhogapuram NH facing 100% Commercial plot for sale with Vmrda & Aprera approved contact Direct owner: 9866844433

VZM ROAD

రఘు కాలేజీ దగ్గర భూపాత వారి NRI రాయల్ VUDA లేఔట్‌లో 183 చ.గ N/F ప్లాట్ నెం: 107 అమ్మకం. ఫోన్: 8686 99 77 00

TO LET

COMMERCIAL

SEETHAMMADHARA

Available Godown Space of 1500 sft in Basement Floor, Crescent Towers, Seethammadhara, Visakhapatnam. Contact: 8332864233

JOBS

Delivery Boy's Part/ Full on Salary or Piece Rate basis, 15K to 30K-Perks 2Wheeler. Ph: 7207218218, 8885536111

Office Admin. & Telecallers (F) for S.R. Associates, Akkayyapalem, (Bank Loans - DSA). Qlf: Inter & Above. Ph: 9866077809.

Wanted Marketing Executives & Reception (Freshers / Experienced) Full / Part Time, Rukmini Pickles. Cell: 7729955519.

Wanted Business Development Manager for Vizag. Salary: 30k-40k, Exp: 5+Yrs. Ph: 7207778893, careers@nipoonservices.com

Career Opportunity-A well Established Multi Crore Company in Vizag is Hiring Chief Managers 5No's (M/F, Retired/VRS State/Central Officers) Package Decided at the Interview on 9th&10th Oct.2026 Between 11AM to 5 PM Retd. Central Govt Officers ✆ 9000549258, 7337466233

WANTED
❖SERVICE INCHARGE (3+ YEARS EXPERIENCE)
❖SERVICE EXECUTIVES (FRESHERS CAN APPLY)
❖TELE CALLERS (1+ yr exp.)
SITA PRIME HONDA
Opp. Silparamam, PM Palem, Madhurawada, Vizag-41
✆9666838334

Multicro Org కంపెనీకి M/F 40పైబడి కమీషన్‌పై మార్కెటింగ్ చేయడానికి. Govt&Bank Rtd Officer's ఇన్సూరెన్స్‌పై కమీషన్ స్ట్రక్చర్‌తోపాటు ప్రాధాన్యం. (MFI+కమీషన్ T&CApply) 9398033529

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు హాస్టల్ వార్డెన్, రెసిడెన్షియల్ బ్యాచ్ ఇన్‌ఛార్జిగా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 13000/- నుండి 14000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము, వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ. వయస్సు: 23 నుండి 45 సంవత్సరముల మధ్య ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు: ఫోన్ 9100069089.

Edubridge సంస్థలో చేరి మీ భవిష్యత్తును నిర్మించండి. 18-30ఏళ్ల యువతకు ఉచిత AI & బ్యాంకింగ్ శిక్షణకు ఉద్యోగ అవకాశాలు ✆8106590297.

విజయవాడ పేపర్ కం॥ & వైజాగ్ డాక్‌యార్డ్‌కు లేబర్స్(M), హౌస్‌కీపింగ్స్(M/F) కావలెను, ఫ్రీ జాబ్, జీ 16,500-25 వేలు. ✆ 9347098836, 7386534403.

వైజాగ్, NAD క్రాస్‌రోడ్డు, ద్వారకానగర్, ప్రముఖ ఆఫీస్ నందు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. బైక్ తప్పనిసరి, జీ: 15k-20k. 9390916550, 7569756990.

నాని(ఆయా): 5నెలల చిన్నపాపను చూసుకుంటూ వంటచేయుటకు ఆమెరికా (USA)VISA కలిగిన 45-60 సం॥ల మహిళ కావలెను. 8019188715(11am-9pm)

Job Opportunities with Hinduja Housing Finance
Position : Sales Officer & Branch Sales Manager
• 2-3 years of experience required
• Qualifications : 12th/Under Graduate
• Age - 21 - 35 Years Only
• SO Salary: ₹2 LPA - ₹2.75 LPA
• BSM Salary: ₹3 LPA - ₹5 LPA
Salary will be determined based on experience and performance.
Walk-In : 9, 10 & 11 Oct. 10:00 AM–5:00 PM
Locations : Pendurthi, Anakapally
Scan QR Code for Branch/Interview Address
8247891632, 9542888858
9885667159, 8309310889

SECURITY GUARDS

వైజాగ్ సిటీ అన్ని ఏరియాలో పనికొరకు సెక్యూరిటీ స్టాఫ్ లేడీస్ & జెంట్స్ కావలెను. జీతం 20,000/- - 33,000/- రూమ్, భోజనం. ✆ 9014501540.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu